జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 27 జూలై 2026 | సంపుటి : 17 | సంచిక :03 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 4:55 । చంద్రాస్తమయం: 4:16 తిథి: శుద్ధ త్రయోదశి మ. 3:40 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: మూల ఉ. 11:04 వరకు, తదుపరి పూర్వాషాఢ యోగం: వైధృతి రా. 12:22 వరకు, తదుపరి విష్కంభం కరణం: కౌలవ ఉ. 3:40 వరకు, తదుపరి గరజి తెల్ల. 4:37 వరకు, తదుపరి వణిజ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967,

# అద్దె బస్సులపై అమాత్యుల వద్దకు..!




## అవి కొనసాగాలంటే కొంత ఖర్చుకు సిద్ధం కావాల్సిందే

## ఆర్టీసీలో అద్దె బస్సు యజమానుల అంతర్గత చర్చ కలకలం.. సంస్థ ఎండీ వద్దకు సమావేశం వీడియో

## పరోక్ష హెచ్చరికలు జారీ చేసిన మేనేజింగ్ డైరెక్టర్



'ఆర్టీసీలో ప్రైవేటు అద్దె బస్సులను తొలగించే ప్రయత్నం జరుగుతోంది. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలోనే అద్దె బస్సులు తిప్పాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే జరిగితే మన అద్దె బస్సులు ఉండవు. ఉపాధి కోల్పోవాల్సి వస్తుంది. ఆ నిర్ణయం వెలువడేలోపే మనం మేల్కోవాల్సి ఉంది. ప్రభుత్వంలో గట్టి పట్టున్న ముగ్గురు, నలుగురు మంత్రులతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన అద్దె బస్సులు కొనసాగేలా చూడాలి. ఇది జరగాలంటే కొంత మొత్తం ఖర్చు చేసుకోవాల్సి ఉంటుంది. అద్దె బస్సు నిర్వాహకులు తలా రూ.లక్ష చొప్పున చెల్లించాలి..'.. కొద్దిరోజుల క్రితం ఆర్టీసీ అద్దె బస్సు యజమానుల సమావేశంలో జరిగిన చర్చ ఇది. సమావేశం వివరాలు బయటకు పొక్కనప్పటికీ, అందుకు సంబంధించిన వీడియో ఒకటి నేరుగా ఆర్టీసీ ఎండీకి చేరింది. దీంతో ఆ అంశం ఆర్టీసీలో పెద్ద చర్చకు దారితీసింది. మంత్రుల పేర్లను ప్రస్తావించటంతో, దీన్ని తీవ్రంగా పరిగణించిన ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, అద్దె బస్సు యజమానులను పరోక్షంగా హెచ్చరిస్తూ తాజాగా ఒక ప్రకటన విడుదల చేయాల్సి వచ్చింది. ఆర్టీసీలో చాలా కాలంగా అద్దె బస్సులు కొనసాగుతున్నాయి. ప్రయాణికుల అవసరాలకు కావాల్సినన్ని బస్సులను సొంతంగా సమకూర్చుకోవటం ఆర్టీసీకి తీవ్ర భారంగా పరిణమిస్తోంది. దీంతో కొన్నింటిని ప్రైవేటు వ్యక్తుల నుంచి అద్దె ప్రాతిపదికన తీసుకుని నడిపించే పద్ధతిని రెండు దశాబ్దాల క్రితమే ప్రారంభించింది. అప్పటినుంచి క్రమంగా వీటి సంఖ్యను పెంచుకుంటూ వచ్చింది. ప్రస్తుతం 3 వేలకు పైగా అద్దె బస్సులు తిరుగుతున్నాయి. ఇవి కాకుండా గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో తిరుగుతున్న ఎలక్ట్రిక్ బస్సులు కూడా అద్దె ప్రాతిపదికన తీసుకున్నవే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్హెచ్జీలు) బస్సులు కేటాయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఎస్హెచ్జీలకు ఆర్థిక సాయం అందిస్తోంది. దీంతో మహిళా సంఘాలు బస్సులు కొని ఆర్టీసీకి అద్దెకిస్తున్నాయి. ఆ బస్సులకు ఆర్టీసీ ప్రతినెలా అద్దె చెల్లిస్తోంది. అలా ప్రస్తుతం మహిళా సంఘాల ఆధ్వర్యంలో 553 బస్సులు తిరుగుతుండగా, మరో 27 బస్సుల కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. త్వరలో ఆ సంఖ్య 600కు చేరనుంది. క్రమంగా ఈ సంఖ్యను మరింత పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఘనంగా రుక్మిణి పాండురంగ కళ్యాణ పూజ



వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తాండలోని శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో ఆదివారం రుక్మిణి--పాండురంగ కళ్యాణ పూజ తండా వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై రుక్మిణి--పాండురంగ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని, భక్తులతో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంలో మాజీ ఉపసర్పంచ్ ధన్సింగ్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు.

# కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలి



# ఘనంగా పోశ్యామ్మ తల్లి జాతర

**బషీరాబాద్ జులై 26 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో ఆదివారం పోశ్యామ్మ తల్లి జాతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు కలిసి అమ్మవారికి ప్రార్థించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రవికుమార్ ,మాజీ సర్పంచి నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కిష్టప్ప, విజయ్ కుమార్ రెడ్డి,వార్డు మెంబర్స్ నరేష్ కుమార్, వెంకటప్ప, శ్రీశైలం, జగదీష్, సురేష్ గౌడ్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





# జూలై 26,28,29 తేదీలలో మల్కారం రైతు వేదికలో విత్తన మేళా

**ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**శంషాబాద్ మండల వ్యవసాయాధికారి శ్వేత**

రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి) జూలై 27,28,29న జరిగే విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ మండల వ్యవసాయాధికారి శ్వేత పేర్కొన్నారు.

ఎల్- నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జులై 27,28,29 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మల్కారం రైతు వేదికలో విత్తన మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన మరియు అవసరమైన నాణ్యమైన ఆరుతడి పంటల విత్తనాలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంటాయని చెప్పారు .వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సంబంధిత విత్తన అధీకృత డీలర్లు వివిధ రకాల విత్తనాలను విక్రయించాలని సూచించారు. ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో వరికి బదులుగా తక్కువ నీటి వినియోగం ఉండే పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ ఇప్పటికే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వ సూచన మేరకు ప్రత్యామ్నాయ పంటలైన కందులు, మినుములు, పెసర, నువ్వులు, మొక్కజొన్న, జొన్న, సజ్జ, రాగి, పత్తి, మిరప కూరగాయలు సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని



కోరారు. ఈ మేళాలో విత్తనాలతో పాటు నానో యూరియా మరియు నానో డిఎపి కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్వేత సూచించారు.

# కస్టమర్లకు మంచి భోజనం అందించాలి

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్**

**కొత్తూర్ నాట్కో కంపెనీ ముందు 7 హిల్స్ బిర్యానీ (ఫాస్ట్ ఫుడ్) పాయింట్ ప్రారంభం**

**ప్రోపరేటర్ రమేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్ గౌడ్**

**కొత్తూర్ జులై 26 (ప్రజా జ్యోతి)** కస్టమర్లకు మంచి భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో కంపెనీ వద్ద ప్రోపరేటర్ రమేష్ నాయక్ ఏర్పాటు చేసిన 7 హిల్స్ బిర్యానీ ను ప్రారంభోత్సవంలో సర్పంచ్ గబ్రు చౌహాన్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,చిలకమర్రి నరసింహ, చింత సాయి తేజేశ్వర్, నరసింహ గౌడ్,విక్రమ్,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# అశువులు బాసిన విద్యార్థుల ఆత్మ శాంతించాలి: అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి):** ఢిల్లీ వీధుల్లో భారత దేశ యువత, విద్యార్థులు అకుంఠిత శక్తితో ఉద్యమించిన తీరు దేశానికి స్ఫూర్తిదాయకం ప్రశ్న పత్రం లీక్ కావడంతో ఒక్కసారిగా విద్యార్థి లోకం కదం తొక్కింది. నష్టపోయిన పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడగా అందుకు నిరసనగా తోటి విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా ప్రాణాలకు తెగించి నిరసన పోరాటాన్ని ఉధృతం చేశారు.ఈ నేపథ్యంలో బాధితులకు అండగా ఉంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా దోషులను కాపాడుతూ విద్యార్థుల ప్రాణాలు పోయేలా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు అసభ్యకరంగా వీరుచూపడిన తీరు అందరినీ విస్మయానికి గురిచేసింది. అందుకు నిరసనగా భారత దేశ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సరాసరి ప్రధాన మంత్రి నివాసంపైకి వెళ్లడంతో పేపర్ లీక్ అంశం ఒక్కసారిగా అంతర్జాతీయంగా సంచనలం అయింది.కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయక పరిస్థితిని కల్పించడంలో ఉద్యమం విజయం సాధించింది.ఈ మేరకు అశువులుబాసిన విద్యార్థుల ఆత్మ శాంతి కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పీజేఆర్ స్టేడియం గాంధీ విగ్రహం దగ్గర నుంచి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తులతో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో కలిసి ర్యాలీ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్,కట్ల శేఖర్ రెడ్డి,యువజన,విద్యార్థి,మహిళా విభాగం నాయకులు




పాల్గొన్నారు.

# జాతీయ హాకీ క్రీడకు తెలంగాణ జట్టు: హాకీ జట్టు అధ్యక్షులు కొండ విజయకుమార్



**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి)**: తమిళనాడు కోయంబత్తూరు లో ఈ నెల 28 నుండి ఆగస్టు 8 వరకు నిర్వహిస్తున్న జాతీయ జూనియర్ బాలురు హాకీ కప్ కు తెలంగాణ హాకీ జట్టు సిద్ధం అయినట్లు తెలంగాణ హాకీ జట్టు ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. వారం రోజులుగా గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ప్రత్యేక క్యాంప్ లో తెలంగాణ రాష్ట్రం వివాదం జిల్లాల హాకీ క్రీడాకారులు సుమారు 24 మంది పాల్గొన్నారు.ప్రతిభ చూపిన హాకీ క్రీడా కారులతో 18 మంది క్రీడాకారులు తో టీం సిద్ధం చేసినట్లు టోర్నీలో పాల్గొనేందుకు బయలు దేరుతున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయ టోర్నీలో తెలంగాణ జట్టు రాణించేలా ప్రత్యేక శిక్షణ క్యాంప్ లో ఇచ్చినట్లు సెక్రటరీ,మాజీ అంతర్జాతీయ క్రీడాకారుడు భీంసింగ్ పేర్కొన్నారు.కెప్టెన్ గా మహమ్మద్ ఓమర్ ఖాన్ , రాహుల్ చౌదరి,బాలాజీకుమార్, సింగం మధు,దండ లింగయ్య,సంగ శ్రీరాం,సర్దార్ ప్రభోత్ సింగ్, బి కౌషిక్,తోయేటి లోకేశ్,గౌరిగాల ఆశోక్ , బానోత్ మహేందర్,నిఖిల్ చాంద్,పియూశ్, అతారం జగ్ జీవన్,కుంచం రాకేశ్,హరి ఓం సాయి, బుక్యాభరత్,రావుల గణేశ్ సభ్యులుగా కోచ్ సురేందర్ సింగ్,మేనేజర్ గా ముప్పిడి నాగరాజులు నియామకం అయినట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు.

# ఇంకుడు గుంతలే భవిష్యత్ జల భద్రతకు మార్గం.. లేకపోతే బెంగళూరుకంటే దారుణ పరిస్థితులు తప్పవు: కోల రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్ జులై 26(ప్రజా జ్యోతి )** తన ఇంట్లో 25 సంవత్సరాల క్రితం 14 అడుగుల లోతుతో ఇంకుడు గుంత తీసి వర్షపు నీటిని కాపాడుకొనుచున్న పర్యావరణ సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజు, మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మేడపై నుంచి వచ్చిన సింక్,డస్ట్,పైన పేరుకుపోవడంతో తొలగించి మళ్లీ ఇసుకను పోస్తున్న దృశ్యం,తన ఇంట్లో 300 అడుగులకే 15 ఏళ్ల క్రితం కేసుల బోరు ఇప్పటికీ నీరు పోస్తుందని తెలియపరచారు, వర్షపు నీటిని కాపాడుకోకపోతే భవిష్యత్తులో 3000 వెల,అడుగుల బోరువేసిన మూడు చుక్కల నీరు రాదే రాదేమోనని భయమేస్తుంది, ఏడాది వర్షాలు పడకపోతే బెంగళూరు కన్నా ఘోరమైన పరిస్థితి రావచ్చు, నూతనంగా ఎవరు బోర్ వేసిన ఇంకుడు గుంత ఉంటేనే బోరు వేయడానికి అనుమతివ్వాలి బోరు వేసేటప్పుడు ఒక్క చుక్క నీరు రోడ్డు మీదికి రాకూడదు అది రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ, నీటిపారుదల శాఖ, బోర్ మోటర్, అసోసియేషన్ వారికి తెలియపరచాలి , ఇంకుడు గుంత లేకుండా బోర్ వేస్తే ఆ బోర్ మోటార్ను, సీజ్ చేయాలి, మినిమం ఒక లక్ష రూపాయల జరినామా విధించాలి,ప్రతిరోజు మన జిహెచ్ఎంసి పరిధిలో ఒక రోజుకు2000 బోర్లు వేస్తారేమోనని అంచనా ఉంది, మూత్రం పోస్తే మూసీ నది దాటి పోతా ఉంది, గతంలో జిహెచ్ఎంసి తీసినటువంటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలి, కొత్బుల్లాపూర్, గాజులరామవరం,పాత సర్కిల్లో వందలాది ఇంకుడు గుంతలు గతంలో తీయడం జరిగింది, అవి చెత్తాచెదారంతో మూసుకుపోయాయి, ఉదాహరణకు కొంపల్లి సర్కిల్ సూరారం కాలనీ రామ్ లీలా మైదాన్ లో కనబడుతుంది, ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, ఆకాశానంటే అపార్ట్మెంట్లు, భూమిలోకి నీరు పోయే అవకాశం లేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్,చేసే విధంగా, హెచ్ ఎం డి ఏ,వారు ఇంకుడు గుంత ఇంజక్షన్ బోర్ ఉంటేనే ఆ లేఔటుకు(ప్లాన్) అనుమతి ఇవ్వాలి,రిజిస్ట్రేషన్ చేయాలి, ఇంకుడు గుంతలేని వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ గానీ రైతుబంధు కాని, ఇవ్వకూడదు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఇంట్లో ఇంకుడు గుంత ఉంటేనే ప్రమోషన్ బెనిఫిట్స్ ఇవ్వాలి,ప్రతి అపార్ట్మెంట్లో వర్షం పడ్డప్పుడు నీరు బయట వస్తే జరినామా విధించాలి , గ్రేటర్ కమ్యూనిటీలో కూడా తప్పనిసరి ఇంకుడు గుంత



ఉండాలి నీరు బయట రాకూడదు, పరిశ్రమల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, (ఐలా),కూడా ప్రతి పరిశ్రమకు నోటీసు ఇవ్వాలి ఇంకుడు గుంత తప్పనిసరి అని తెలియజేయాలి ఐలా కమీషనర్ బాధ్యత

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యేకు ఉపసర్పంచ్ వినతి అందజేత**

**మెరుగైన మౌలిక వసతులతోనే గ్రామ అభివృద్ధి**



**యాచారం, జూలై 26 (ప్రజాజ్యోతి):** మల్కీజుగూడ ఉపసర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ ఆదివారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఉప సర్పంచ్ వినతిలో కోరారు. అభివృద్ధి పనుల ఆవశ్యకతను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతుల కల్పనతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందని విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ రూ. 50 లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఉపసర్పంచ్.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనగణనలో 'యాదవ్' పేరుతో నమోదు కావాలి

**అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యవర్గ సమావేశంలో పిలుపు**

**బోయిన్పల్లి,జూలై 26.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్పల్లిలోని ఐ.కే. ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర యువత అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువజన పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇన్చార్జులు, సహ ఇన్చార్జులు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. జిల్లా యువజన కమిటీల పనితీరును సమీక్షించి, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థను మరింత బలోపేతం చేసే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర--జిల్లా కమిటీల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.జాతీయ జనగణన--2026లో యాదవ సమాజానికి చెందిన ప్రతి కుటుంబం తమ కుల వివరాలను "యాదవ్" పేరుతో నమోదు చేసుకునేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఇందుకోసం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించాలని నిర్ణయించారు.అలాగే 2026--27 వార్షిక కార్యాచరణ ప్రణాళికకు తుది రూపు ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, వృక్షారోపణ, ఉచిత వైద్య శిబిరాలు, విద్యా అభివృద్ధి, యువజన సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ, "యాదవ సమాజ ఐక్యతే సంస్థకు బలం" అని పేర్కొంటూ, ప్రతి కుటుంబం జనగణనలో "యాదవ్" పేరుతో నమోదు చేసుకునేలా యువత విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేసి సేవా కార్యక్రమాల ద్వారా సంస్థను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్



గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.రాష్ట్ర యువత అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, "యువతే సంస్థకు భవిష్యత్తు" అని పేర్కొంటూ సమాజ హక్కుల సాధన, యువత సాధికారత, సేవా కార్యక్రమాల్లో ప్రతి జిల్లా యువజన కమిటీ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర యువజన పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పలు నిర్మాణాత్మక సూచనలు చేసి, సంస్థ అభివృద్ధికి సంబంధించిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలని సంకల్పిస్తూ కృతజ్ఞతా సభతో కార్యక్రమం ముగిసింది.

# లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం

**బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీఅధ్యక్షులు శైలజా నాయర్**

**ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి**

**సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి)** :దలయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హాలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం

**బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీ**

**అధ్యక్షులు శైలజా నాయర్**

**ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి**

**సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ జులై 26(ప్రజా జ్యోతి )** లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హాలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్టీ9 క్లినికల్ పరిశోధనలు

**ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఫెర్టీ9**

**11 కేంద్రాల్లో నీడిల్-ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఫెర్టీ9**

**ఇప్పటివరకు 15,000కు పైగా విజయవంతమైన గర్భధారణలకు తోడ్పడిన ఫెర్టీ9**

**ఫెర్టీ9 సీఈఓ సుకేష్ గైన్**

**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 కేపీహెచ్బీ సెంటర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫెర్టీ9 సీఈఓ సుకేష్ గైన్, మెడికల్ డైరెక్టర్ డా.జ్యోతి సి.బుడి, సీనియర్ ఫెర్టిలిటీ నిపుణులు డా.ఉషా బృందిని,డా. సాహితి పాల్గొని సంస్థ అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పరిశోధన విజయాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.ఈ ఏడాది ఫెర్టీ9 క్లినికల్ పరిశోధనలకు అంతర్జాతీయ వేదికలపై విశేష గుర్తింపు లభించింది. ఈఎస్ హెచ్ ఆర్ఈ 2026లో 4 పరిశోధనా పత్రాలు, ఒక ఓరల్ ప్రెజెంటేషన్, జపాన్లోని టోక్యో అంతర్జాతీయ సదస్సుకు 4 పరిశోధనా పత్రాలు, అలాగే ఏఎస్పిఐఆర్ఇ కాన్ఫరెన్స్లో 11 పరిశోధనా పత్రాలు ఎంపికయ్యాయి. గత ఐదేళ్ల క్లినికల్ డేటా ఆధారంగా ఆలస్య వివాహాలు, పురుషుల్లో తగ్గుతున్న సంతానోత్పత్తి సామర్థ్యం,పిసిఓఎస్, మారుతున్న జీవనశైలి, ఆంధ్రప్రదేశ్ – తెలంగాణలో ఫెర్టిలిటీ ధోరణులపై ఈ అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డా.జ్యోతి సి. బుడి మాట్లాడుతూ... భారతదేశంలో,ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం జననాల రేటు తగ్గుతున్న నేపథ్యంలో దంపతులు ఆలస్యం చేయకుండా ముందుగానే ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాలి. సమయానికి చికిత్స ప్రారంభిస్తే విజయావకాశాలు మరింత పెరుగుతాయి అని తెలిపారు.డా. ఉషా బృందిని మాట్లాడుతూ ఫెర్టిలిటీపై అవగాహన పెరగడం,సమస్యలను ముందుగానే గుర్తించడం, సరైన సమయంలో చికిత్స ప్రారంభించడం ద్వారా గర్భధారణ విజయశాతం గణనీయంగా పెరుగుతుంది అని తెలిపారు.




# హాఫీజ్పేట్ రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన

**పభుత్వ విప్ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్పేట్ అండర్ పాస్ (పరిమితులు/ఎల్ హెచ్ ఎస్) వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడు మరియు పలువురు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.రైల్వే అండర్ పాస్ వద్ద వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు,వర్షపు నీరు నిలిచిపోయే సమస్యలపై అధికారులతో చర్చించారు.స్థానిక ప్రజలు, వాహనదారుల సౌకర్యార్థం పనులను ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సంబంధిత అధికారులను ఆదేశించారు.రైల్వే, స్థానిక ప్రభుత్వ విభాగాల సమన్వయంతో అండర్ పాస్ పరిమితుల విస్తరణ,నీటి నిల్వ సమస్యల శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని నాయకులు పేర్కొన్నారు.నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారుఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక కాలనీ నివాసితులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ సాంకేతిక అనుసంధానం తోనే ఐటీ అభివృద్ధి

**సమాజం అభివృద్ధి చెందాలంటే కులాల ఐక్యత ఎంతో అవసరమని మాజీ మంత్రి పల్లం రాజు అన్నారు**

**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ లోని శుభం గ్రాండ్ లో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ కనెక్ట్ సర్వీస్ సమ్మిట్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు,జిఎంఎ ఫౌండింగ్ మెంబర్, అండ్ గ్లోబల్ కనెక్ట్ చైర్ రజనీకాంత్ సంగాని, జిఎంఎ ప్రెసిడెంట్ దామెర వంశీ, జిఎంఎ మాజీ ఫౌండింగ్ చైర్మన్ అండ పల్లి ప్రవీణ్, ఏఐసిసి జాతీయ కోర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ హాజరైయారు.సమాజం అభివృద్ధి చెందాలంటే, కులాల ఐక్యత ఎంతో అవసరమని.మాజీ మంత్రి పల్లంరాజు అన్నారు.మున్నూరు కాపులుకాపులు ఐకమత్యంగా ఉన్నపుడే అభివృది చెందుతారని పల్లంరాజు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఏకం చేయాలనే లక్షంతో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ను ఏర్పాటు చేశామని రజనీకాంత్ సంగాని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ కమ్యూనిటీకి ఎంతో కొంత సేవ చేయాలని రజనీకాంత్ సంగాని కోరారు.నవతరం యువత కోసం పటేల్ జెన్ జి యాప్ మరియు వెబ్సైటును ప్రారంభించారు. యువతకు ఉద్యోగం,ఉపాధి కల్పించడం, నాయకత్య లక్షణాలు నేర్పించడం జరుగుతుందని రుద్ర సంతోష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మాజీ ఫౌండింగ్ మెంబర్ పవన్ పటేల్,టిఎంకేజెఎఫ్ ప్రెసిడెంట్ కొత్త లక్ష్మణ్ పటేల్, పిఎంకె జేఎఫ్ స్టేట్ కోర్డినేటర్ తూడి జనార్దన్ పటేల్, టీఎంకే జె ఎఫ్ గౌరవ సలహాదారు ఎర్ర యో గేశ్వర్ రావు,సీనియర్ జర్నలిస్ట్ గజ్జల శ్రీనివాస్,సిరిగిరి విక్రమ్, యాళ్ల వరప్రసాద్, వసుందర బిల్డర్స్ ఛైర్మెన్ పోతిరెడ్డి సందీప్,సాధుల వర్షిత్, పెరిక రమేష్, వాసాల వెంకన్న, వామన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. పలువురు ఐటీ కంపెనీల యజమానులు ఐటీ ప్రొఫెషనల్స్ ఐటి గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు తమ కంపెనీలలో ఉద్యోగాల ఇచ్చే అంశంలో మున్నూరు కాపులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా ఏఐ లకు ఉన్న అవకాశాలపై పలువురు ఐటి ఎక్స్పర్ట్స్ తమ అభిప్రాయాలను తెలియజేశారు.జిఎంఎ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ద్వారా తాము గ్లోబల్ గా కనెక్ట్ అయ్యామని దీనివల్ల మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చే వీలుందని పలువురు ఐటి ప్రొఫెషన్స్ గ్రాడ్యుయేట్స్ సంతోషాన్ని వ్యక్తపరిచారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేషన్ ఫార్మ్స్ సేకరించాలి: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జూలై 26.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని అన్ని వార్డుల్లో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫార్మ్స్ను ఎన్నికల విభాగం అధికారులు, బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి వెళ్లి సేకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు.ఆదివారం చిన్నతోకట్ట, పెద్దతోకట్ట, సౌజన్య కాలనీ, స్వర్ణభారతి కాలనీ, సీతారాంపురం ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పలువురు కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన నేపథ్యంలో వారు అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకుంటున్నారని, అలాంటి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటరి పేరు తప్పకుండా నమోదు చేయాలని బీఎల్వోలకు సూచించారు.ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియలో కొంత అయోమయ పరిస్థితి నెలకొన్నందున అధికారులు, బీఎల్వోలు మరింత అప్రమత్తంగా వ్యవహరించి పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వింగ్ కమాండర్ సరంజిత్ సింగ్, రాజు, సదానంద్, ముకేశ్ యాదవ్, బీఎల్వో మంజుల, జంపన రవి తదితరులు పాల్గొన్నారు.

# బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.. కాంగ్రెస్ నేతల ప్రశంసలు



**కుత్బుల్లాపూర్ జూలై 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్పల్లి డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొగునూరి కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మెగా హెల్త్ క్యాంపును పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను అభినందించారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 274వ డివిజన్ బాచుపల్లి పరిధిలోనిలి ఎస్ వి ఎస్ అబర్న కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో చేపట్టనున్న లిసీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. కాలనీలో ఉన్న సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గత నెలలో స్థానికులు కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో (సిఎంసీ ) రూ.23 లక్షల నిధులను మంజూరు చేయించి ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలన్ హన్మంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జి కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, రాజి రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులూ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఈఈ రాజేశ్వరి కి వినతి పత్రాన్ని అందించిన స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్**

**కూకట్‌పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కాలనీలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన సీఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) రాజేశ్వరిని కలిసి ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని, దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు రహదారులు దాటే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వరి సమస్యపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి త్వరలోనే ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యత అని అన్నారు. ప్రగతి నగర్‌లో రహదారులపై అధిక వేగంతో వాహనాలు సంచరించడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక కాలనీ వాసులు కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చిన జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధికారులు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేసి



ప్రగతి నగర్‌లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు స్పందించడం హర్షణీయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలి

**లేబర్ కార్డులతో సంక్షేమ పథకాలు అందించాలి**
**ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి**



**చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):** భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు జారీ చేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం భవన నిర్మాణ రంగ కార్మికుల నాల్గవ మహాసభలు మండల అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రామస్వామి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో భారీ నిధులు ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు అర్హులైన కార్మికులకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. కార్మికులందరూ లేబర్ కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలని, లేబర్ అడ్డాల వద్ద మొబైల్ టాయిలెట్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని, రూ.5కే భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల కారణంగా కార్మిక వర్గంపై భారాలు పెరిగాయని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోందని పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షుడిగా జే. శ్రీను, ఉపాధ్యక్షుడిగా పి. హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీను, కార్యదర్శిగా జి. బాబుతో పాటు ఆరుగురు కార్యవర్గ సభ్యులు, పది మంది కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి. మక్బూల్, శ్రీను, ఆంజనేయులు, నరసింహులు, యాదయ్య, లక్ష్మి, లీన, లలితమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

**జన్మదినం పురస్కరించుకొని పలు ప్రసిద్ధి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎల్ శ్రీనివాస్ యాదవ్**
**ఉప్పల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జన్మదిన సందర్భంగా తమ సొంత వ్యయంతో భోజన వసతి ఏర్పాటు**
**పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే ఉంటా...ప్రజాసేవే తమ అంతిమ కర్తవ్యం**
**తలకొండపల్లి మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్**





**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఆదివారం తలకొండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు.సీఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని వివిధ గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలతో సత్కరించి శాలువా పూలమాలలు వేసి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు కడ్తాల్ మండల పరిధిలోని ప్రసిద్ధ మైసిగండి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన వేదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేయించి,వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తలకొండపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులతో తన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి తన జన్మదిన ఆనందోత్సవాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తమ సొంత వ్యయంతో అన్నదానం ఏర్పాటు చేసి తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు.ఆ తర్వాత తలకొండపల్లి,వెల్జాల్ బస్టాండ్ ఆవరణలో స్థానిక కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లో శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.వెల్జాల్ లో తన అభిమానులు బాణాసంచాలు కాలుస్తూ అభిమానులు కేక్ కట్ చేయించారు.అనంతరం ఆయన నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు,వివిధ పార్టీల నాయకులు,స్థానిక సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తరలివచ్చి అందరి సమక్షంలో కేక్ కట్ చేసారు.అనంతరం తన జన్మదినానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...శ్రీనివాస్ యాదవ్ ఆయురారోగ్యాలతో,సుదీర్ఘ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.శ్రీనివాస్ యాదవ్ ఎంపీపీగా ఉన్నప్పుడు ప్రతి గ్రామానికి మంచినీటి ట్యాంకులు,బోర్లు మంజూరు చేయించారని వారు పేర్కొన్నారు.ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా ఆయన దగ్గరకు వెళ్తే పరిష్కారం దొరికేది అని గ్రామ పెద్దలు గుర్తు చేసుకున్నారు.పదవి కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అని వారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షుడు కుమ్మరి శంకర్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ముజాబుర్ రెహమాన్,సర్పంచులు వానరాశి రాములమ్మ,వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఇమ్మిడి మహేష్,గుల్ల సుధాకర్,పుష్పమ్మ అంజన్ రెడ్డి,కడారి శేఖర్ యాదవ్,బాలస్వామి,మాజీ సర్పంచులు లలిత జ్యోతయ్య, నాగమణి లింగం గౌడ్,శ్రీశైలం,ఉప సర్పంచ్లు నుకం కోటేశ్వర్ ముదిరాజ్,శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,నాయకులు పేరుమల్ల మల్లేష్,నూకం శేఖర్,నూకం వెంకటేష్,వానరాశి వెంకటేష్,లక్ష్మీకాంత్,కటికెల పాండు యాదవ్,వెంకటేష్ యాదవ్,ఆంజనేయులు గౌడ్,నరసింహా,రవి కుమార్,శేఖర్,శ్రీరాములు,యాదగిరి, ఆంజనేయులు,రమేష్,గణేష్ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా

**జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ హనుమాన్ చౌక్ వద్ద జనసేన పార్టీ నాయకులు సుదర్శన్, రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వారిచే నిర్వహించిన (లేబర్ కార్డ్, ఇష్రమ్ భీమా కార్డ్ ) నమోదు కార్యక్రమాన్నికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉంటారని, ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకం వలన మీ కుటుంబానికి రక్షణ లభిస్తుందని అన్నారు. గత రెండు వారాలు గా ఏ.వి.బి పురం లో ఈ భీమా పథక కార్యక్రమం జరుగుతుందని, నియోజక వర్గంలో అన్ని డివిజన్ లో నిర్వహిస్తామనారు, ఈ అవకాశాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్.నాగేందర్, కొల్లా శంకర్,వేముల మహేష్, బోగాది వెంకటేశ్వర రావు, పండుగ సూర్య, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, మూసాపేట్ జనసేన నాయకులు పి. దుర్గారావు,ఎస్. కుమార్, బాలకృష్ణ, పూర్ణచందర్ రెడ్డి, భీమ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యం

**రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు**



**కూకట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల మంచి భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు పేర్కొన్నారు. ఏ గోపాల్ రావు నివాసంలో జరిగిన పత్రికా సమావేశంలో గోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత పదవులు పొందారని గోపాలరావు పేర్కొన్నారు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఏమి చేయలేరని, కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ పత్రిక సమావేశంలో వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే వేణు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా సురేష్ నియామకం

**కూకట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి)** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్‌ను నియమిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్న గాలోల్ల రాజు నియామక లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లోని దళితులు, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎస్సీలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు.



# నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ దీన్ దయాల్ నగర్ లోని శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుకారాం, సుధాకర్ రెడ్డి, అరుణ్, జైరాజ్, కృష్ణ , అశోక్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బి పల్లిలో ఉచిత వైద్య శిబిరం

## ఉపసర్పంచ్ సున్నాల గణేష్

**కొత్తూర్ జులై 26 (ప్రజా జ్యోతి)**ం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎస్‌బీ పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సున్నాల గణేష్,వార్డు సభ్యులు పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లైఫ్ కేర్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రజలకు సూచనలు సలహాలు అందించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు శిబిరానికి గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఉపసర్పంచ్ సున్నాల గణేష్ అన్నారు మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ విజయ్‌తో పాటు లైఫ్ కేర్ హాస్పిటల్ వైద్యులు సిబ్బందికి గ్రామ పంచాయతీ తరపున ఉపసర్పంచ్ సున్నాల గణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రజల ఆరోగ్యమే గ్రామ అభివృద్ధికి పునాది అని భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు





కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడ పాండు,జామకాయల కృష్ణయ్య,ఎమ్మె మల్లయ్య,ఎమ్మె రజిత,గురుడు శ్రీలత,ఎమ్మె శ్రీకాంత్,మల్లారెడ్డి,దండు తిరుపతయ్య,ఎమ్మె రఘు,ఎమ్మె మల్లేష్,తోట్ల శ్రీనివాస్,బుడుగు బిచ్చపతి,గ్రామ ప్రజలు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# దేవునిపడకల్ గ్రామంలో ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు





**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామంలో శనివారం ఇషా గ్రామోత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి. దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,జిల్లా యువజన క్రీడాధికారి స్వర్ణలత,మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి, డిఎస్.డి.ఓ వెంకటేశ్వర్లు,తలకొండపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానకిరాం రెడ్డి ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి 32 జట్లు వాలీబాల్ పోటీలో పాల్గొన్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో దేవునిపడకల్ జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో పడకల్,మూడవ స్థానంలో పాపిరెడ్డిగూడ,నాలుగవ స్థానంలో ఆకుతోటపల్లి జట్లు నిలిచాయి. మొదటి బహుమతి రూ.10 వేలు,రెండవది రూ.7వేలు మూడవది రూ.5వేలు,నాలుగవ రూ.3వేల రూపాయల నగదును అధికారులు నాయకులతో కలిసి అందజేశారు. ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన దేవునిపడకల్,పడకల్ జట్లు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని వాలీబాల్ యువజన సంఘ అధ్యక్షుడు పులిజాల మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇషా స్వచ్ఛంద సేవకులు పడకల్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,శంకర్ నాయక్,మాజీ ఎంపిటిసి కాడమోని రవి,మాజీ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి,వార్డు సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

## పార్లమెంట్ ఇంచార్జ్ జగదీశ్వర్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## చేవెళ్లలో కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం

**చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):** బూత్ స్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ జగదీశ్వర్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.
చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం బూత్ లెవల్ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. సమావేశానికి పీసీసీ ఉపాధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి జగదీశ్వర్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్, కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి , నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బలవంత్ రెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్



మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణా నాయక్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, శ్రీనివాస్, మల్లారెడ్డి మధుసూదన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ చౌరస్తా రోడ్డు వెడల్పు ఎంత అవసరమో

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కూడా అంతే ముఖ్యం

**నందిగామ జూలై 26 ( ప్రజాజ్యోతి)** షాద్ నగర్ మున్సిపాలిటీ ముఖ్య కూడలికి అంబేద్కర్ చౌరస్తా అని నామకరణంతో పాటు ఆయన విగ్రహం కూడా చౌరస్తా సెంటర్ లో ఏర్పాటు చేస్తామన్న అధికారులకు మరి ముఖ్యంగా షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీరపల్లి శంకరన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ షాద్ నగర్ చౌరస్తా విస్తరణ అభివృద్ధి కోసం గత దీ=ూ ప్రభుత్వంలోనే మంజూరు అయినప్పటికీ ఓట్ల కోసం రోడ్డు విస్తరణతో పాటు చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి పనులు చేయలేదని గుర్తు చేశారు. కాని షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి తన ధ్యేయంగా అనుకోని రాజకీయాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ మనం చేసే పనులు శాశ్వతంగా ప్రజల గుండెల్లో ఉంటాయన్న ఉద్దేశంతో ధైర్యం చేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే వీరపల్లి శంకరన్నకే దక్కుతుందని తెలియజేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎమ్మెల్యేగా వివిధ హోదాలో ఉన్ననాన్న కృతజ్ఞతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (కాన్స) విగ్రహాన్ని రోడ్డు విస్తరణ ముందు రోడ్డు విస్తరణ అనంతరం షాద్ నగర్ మున్సిపాలిటీ చౌరస్తా సర్కిల్ మద్యన ఏర్పాటు చేస్తాడన్న నమ్మకం ఉందని సింగపాగ జంగయ్య మాదిగ అభిప్రాయపడ్డారు. కాని షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనీ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ఇప్పుడు వెళ్లవద్దని హైదరాబాద్ రోడ్డు సైడు నుండి, మహబుబ్ నగర్ రోడ్డు సైడు నుండి పరిగి రోడ్డు సైడు నుండి షాద్ నగర్ మున్సిపాలిటీ వరకు ఉన్న అన్ని నిర్మాణ పనులు పూర్తిగా తీసిన తర్వాత కొత్త రోడ్డు పనులు ప్రారంభం అయిన తర్వాతనే అంబేద్కర్ విగ్రహం వద్దకు రాగలరని మనవి



# కమ్యూనిటీ బిల్డర్స్ ఇయర్ ఆఫ్ ది అవార్డు అందుకున్న డాక్టర్ బ్రహ్మాజీ చౌదరి

## శుభాకాంక్షలు తెలిపిన మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు



**కొత్తూర్ జులై 26 (ప్రజా జ్యోతి)** కమ్యూనిటీ బిల్డర్స్ ఇయర్ ఆఫ్ ది అవార్డు కాకతీయ బిల్డర్స్ అధినేత డాక్టర్ బ్రహ్మాజీ చౌదరికి లభించింది. నోవాటెల్ హోటల్ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బ్రహ్మాజీ చౌదరి వ్యాపార రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా పోస్టి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా గణపురం తరుణ్ ఎంపిక



**చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా పోస్టి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా గణపురం తరుణ్, ప్రధాన కార్యదర్శిగా దుంస మహేందర్, సహ కార్యదర్శిగా అల్లి అనిల్, కోశాధికారిగా పెద్దగొల్ల వెంకటేశ్ సలహాదారులుగా మాణిక్యం అల్లి సత్యనారాయణ వీరస్వామి బండ సత్యనారాయణ నరేందర్ లక్ష్మీనారాయణ అల్లి శ్రీశైలం సంఘం సభ్యులుగా గణపురం ఆంజనేయులు తంగడపల్లి కుమార్ రవి కిషోర్ దయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పోస్టి కృష్ణ, ఉపాధ్యక్షుడు గణపురం తరుణ్ మాట్లాడుతూ.. కురుమలు ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కురుమల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకి బోయల సంక్షేమంపై హైదరాబాద్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం





**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,వైస్ చైర్మన్ నగేష్ అధ్యక్షతన హైదరాబాద్ లో వాల్మీకి బోయల సంక్షేమానికి సంబంధించిన ప్రత్యేక సమీక్ష సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు,ఆర్థిక సహాయాలు, స్వయం ఉపాధి పథకాలు మరియు కార్పొరేషన్ ద్వారా అందించే రుణ సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమీక్షలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ పాల్గొన్నారు. మండల స్థాయిలో వాల్మీకి బోయలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులకు వెంటనే సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని గ్రామాల వరకు తీసుకెళ్లే బాధ్యతను తాము తీసుకుంటామని తెలిపారు. వాల్మీకి బోయల విద్య,ఉపాధి,ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ మరింత కృషి చేయాలని చైర్మన్ గట్టు తిమ్మప్ప అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి

# హిమాయత్‌నగర్ గండిపేట్ చెరువు పరిసరాల్లో అక్రమ నిర్మాణాల జోరు

**111 జీవో నిబంధనలు బేఖాతరు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు**





**మొయినాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గండిపేట్ చెరువు పరిసర ప్రాంతాల్లో 111 జీవో అమలులో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిసర భూముల్లో అనుమతులు లేకుండా భవనాలు, గోడలు, లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాల వల్ల చెరువు పరిరక్షణకు ముప్పు ఏర్పడుతోందని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. 111 జీవో ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెరువులు, జల వనరులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, పర్యావరణానికి హాని కలిగించే నిర్మాణాలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, గండిపేట్ చెరువు పరిసరాలను పరిరక్షించేలా కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతు వేదికల్లో ఈ నెల 27 నుంచి 29 వరకు విత్తన మేళా అవగాహన సదస్సు

**ఈ అవగాహన సదస్సులను మండల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని**

**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వ తేదీ వరకు మండలంలోని రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. తక్కువ నీరు ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చు వారు పేర్కొన్నారు. ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నష్టాలు రాకుండా ఉండేందుకు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని, విత్తన మేళాకు పెద్ద ఎత్తున హాజరై నాణ్యమైనవిత్తనాలు, సాగు సలహాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడు రోజులపాటు జరిగే విత్తన మేళ కార్యక్రమానికి



రైతులందరూ హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ అమర వీరుడికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ఘన నివాళి

**కార్గిల్ అమర వీరుడు రామ్ చందర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి**

**రక్తదాన శిబిరంలో పాల్గొని యువ రక్తదాతలను అభినందించిన ఎమ్మెల్యే**

**బోయిన్ పల్లి, జూలై 26. (ప్రజా జ్యోతి):** విజయ్ దివస్ సందర్భంగా బొల్లారంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని కార్గిల్ అమర వీరుడు రామ్ చందర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన వీర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, వీరత్వానికి విజయ్ దివస్ ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. నేటి యువత అమర వీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను, రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. "రక్తదానం -- ప్రాణదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఖదీర్వన్, వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు, నరేష్ యాదవ్ తదితరులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**దేవుని ఎర్రవల్లిలో పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**చేవెళ్ల, జూలై 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు దేవుని ఎర్రవల్లిలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పనులను ప్రారంభించగా, స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేఎస్ రత్నం మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చేవెళ్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో దేవుని ఎర్రవల్లి ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని, వర్షాకాలంలో రోడ్డుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంజర్ల ప్రకాష్, మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీజేపీ యువమోర్చా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, ప్రవీణ్, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, ఎండోమెంట్ సభ్యుడు వెంకట్, రామ్‌రెడ్డి, శేఖర్ చారి, చీర శ్రీనివాస్, అ. రాజు, విఠల్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు రామకృష్ణ, కరికే రవీందర్, మంగలి నర్సిములు, ఎదిరె రాములుతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అమ్మవారి కరుణతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి**



చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు బాలాజీనగర్, కిష్టారెడ్డి నగర్ కాలనీల్లో ఆదివారం నిర్వహించిన శ్రీ పోచమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య బోనాల పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం కాలనీవాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, రవీందర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లారెడ్డి, అశోక్, తిరుపతి, శ్రీనివాస్, సాయి సచిన్, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై




హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచిన ఫెర్టీ9
ఫెర్టీ9 సికింద్రాబాద్ (ఎన్‌సీఎల్)లో అత్యాధునిక సాంకేతికత, అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సా విధానాలు
ఇంప్లాంటేషన్ వైఫల్యాలు – గర్భస్రావాల నివారణ కోసం సంస్థ చర్యలు
డా. మృదుల ప్రియాంక పి., ఫెర్టీ9 వైద్య బృందం

హైదరాబాద్, : ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. జూూ=జు 2026, టోక్యో అంతర్జాతీయ సదస్సు,ూూ×=జు జశీఅటవతీవఅవవల్లో మొత్తం 19 పరిశోధనా పత్రాలు , ఒక ఓరల్ ప్రజెంటేషన్ ద్వారా ఫెర్టీ9 వైద్య బృందం భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై చాటింది. గత ఐదేళ్ల ×ఖ× చికిత్సలపై నిర్వహించిన పరిశోధనల్లో ఆలస్య వివాహాలు, ఉద్యోగ జీవనశైలి, నైట్ షిఫ్ట్‌లు, పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం, ఐచీూ ఫ్రాగ్మెంటేషన్ వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు. ప్రస్తుతం తెలంగాణలో ుఖీ= 1.8, ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు తగ్గడం ఆందోళనకరమని వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. మృదుల ప్రియాంక పి., డా. కె. హారికా రెడ్డి, డా. సంధ్య దీపిక ఒరుగంటి, డా. తేజస్విని నేసే (ఫెర్టీ9 సికింద్రాబాద్ -- ఎన్‌సీఎల్) మాట్లాడుతూ "సంతాన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించడం అత్యంత ముఖ్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, పెరుగుతున్న ఒత్తిడి కారణంగా వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయి. సరైన సమయంలో నిర్ధారణ, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన ఆధునిక చికిత్సలతో విజయవంతమైన గర్భధారణ అవకాశాలను గణనీయంగా పెంచవచ్చు. ఫెర్టీ9 సికింద్రాబాద్ (ఎన్‌సీఎల్)లో అత్యాధునిక సాంకేతికత, అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సా విధానాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ప్రతి దంపతికి ఉత్తమ ఫెర్టిలిటీ సేవలను అందిస్తున్నాము" అని తెలిపారు.
ప్రపంచ ఐవీఎఫ్

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**మూడు బైకులు, రూ. 13 వేల నగదు సీజ్**

**పోలీసులచే పట్టుబడ్డ ఏడుగురు వ్యక్తులు**



**యాచారం, జూలై 26 (ప్రజాజ్యోతి):** పేకాట ఆడుతున్న పలువురు వ్యక్తులు పోలీసులచే పట్టుబడ్డారు. సీఐ నందీశ్వర్ రెడ్డి ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం యాచారం శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై దాడులు చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. యాచారంకు చెందిన జోగు కృష్ణయ్య (50), మొండిగౌరెల్లికి చెందిన తాంద్ర లింగం (35), మొగుల్లవంపుకు చెందిన నారిమల్ల రమేష్ (40), యాచారంకు చెందిన విస్లావత్ హారుణ్ (37), యాచారంకు చెందిన గుర్రం రంజిత్ (31), యాచారంకు చెందిన గడ్డం యాదయ్య (45), సాయిరాం కాలనీ వనస్థలిపురంకు చెందిన బోయపల్లి లింగం (50) పేకాట ఆడుతున్న వారిగా గుర్తించారు. పేకాట స్థావరంలో మూడు బైకులు, 13 వేలు నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని సిఐ వెల్లడించారు.

# కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు

**పెరేడ్ గ్రౌండ్ యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద బీజేపీ నేతల నివాళి**

**యువత దేశభక్తిని ఆచరణలో చూపాలని బానుక నర్మద మల్లిఖార్జున్ పిలుపు**

**బోయిన్ పల్లి,జూలై26.(ప్రజా జ్యోతి):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లోని యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్, మాజీ సైనిక అధికారి, బీజేపీ మాజీ సైనికుల విభాగం కన్వీనర్ కల్నల్ ఎస్. శ్రీనివాస్ రావుతో కలిసి కార్గిల్ అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ, 1999లో కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం అపూర్వమైన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తితో నిర్వహించిన 'ఆపరేషన్ విజయ్' విజయవంతమై జూలై 26న కార్గిల్ శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకుందని గుర్తు చేశారు. ఆ విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26ను కార్గిల్ విజయ్ దివస్గా జరుపుకుంటున్నామని తెలిపారు. కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, రైఫిల్‌మ్యాన్ సంజయ్ కుమార్ వంటి వీరులతో పాటు కంటోన్మెంట్ బొల్లారం ప్రాంతానికి చెందిన అమరవీరుడు ఎం.వై. రాంచందర్ 1999 జూలై 7న దేశ రక్షణ కోసం వీరమరణం పొందారని స్మరించారు. వారి త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దేశభక్తి అంటే కేవలం జాతీయ జెండాకు వందనం చేయడమే కాకుండా, దేశ చట్టాలను గౌరవించడం, సమాజానికి సేవ చేయడం, ఐక్యతను కాపాడడం, బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించడం కూడా దేశసేవేనని ఆమె అన్నారు. యువత సైనికుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని, సైనికులను



గౌరవిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, వారి త్యాగాన్ని ఎన్నటికీ మరువబోమని ప్రతిజ్ఞ చేశారు.

# జలసిరి ఫార్మ్ పాండ్ అవగాహన సదస్సులు

**తలకొండపల్లి ఎంపీడీవో సీతారావమ్మ**

**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్,అదనపు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు జలసిరి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడం జరుగుతుందని తలకొండపల్లి ఎంపీడీవో సీతా రావమ్మా ఆదివారం ఒక పట్టణంలో పేర్కొన్నారు. ఈ మేరకు జూలై 27 మరియు 28 తేదీల్లో రెండు రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సదస్సులో జలసిరి ఫార్మ్ పాండ్ పనుల ప్రయోజనాలు,రైతుల గుర్తింపు,అమలు విధానం,జల సంరక్షణ మరియు లక్ష్యాల సాధనపై విస్తృతంగా చర్చించనున్నట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సంస్థల సభ్యులు,రైతులు మరియు ఉపాధి హామీ కూలీలకు ఫార్మ్ పాండ్ పనుల లక్ష్యాలు,విబి–జిఆర్ఏఎం జీ జలసిరి కార్యక్రమం అమలు విధానం,జల సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నారు. మండలంలో భూమి కలిగిన విఓ మహిళా సభ్యులను స్వచ్ఛందంగా తమ సొంత భూముల్లో ఫార్మ్ పాండ్ పనులు చేపట్టేలా ప్రోత్సహించనున్నట్లు వారు పేర్కొన్నారు. దీని ద్వారా కలిగే ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజనాలను వివరించనున్నట్లు కొనియాడారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి విఓలను గ్రూపులుగా ఏర్పాటు చేసి,ఫార్మ్ పాండ్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా గ్రామాలలోని వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ సమాఖ్య సంఘ సభ్యులు,రైతులు, ఆసక్తిగల ప్రజలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. జల సంరక్షణే భవిష్యత్తు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సీతారావమ్మ విజ్ఞప్తి చేశారు.

## ఎల్ఐసీ కాలనీలో రూ.28.30 లక్షలతో

# ఓపెన్ నాలా నిర్మాణానికి శ్రీకారం

**.వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్**

**బోయిన్ పల్లి, జూలై 26.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలోని ఎల్ఐసీ కాలనీలో కంటోన్మెంట్ బోర్డు నిధులతో రూ.28 లక్షల 30 వేల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ నాలా నిర్మాణ పనులకు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్ఐసీ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న వర్షపు నీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఓపెన్ నాలా నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో కాలనీలో నీరు నిలిచిపోయే సమస్యకు గణనీయంగా ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

అలాగే, రానున్న రోజుల్లో రూ.12 కోట్ల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్, సిమెంట్ రోడ్లు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే టెండర్లు పిలిచామని తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులను ప్రారంభించి, దశలవారీగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కంటోన్మెంట్ బోర్డు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ లక్ష్యమని, కంటోన్మెంట్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి కొనసాగిస్తామని బానుక నర్మద మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు టోపీ శంకర్, కన్వీనర్ విజయానంద్, రాజ్ మల్లేష్,



వార్డు అధ్యక్షుడు సచిన్, ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకుడు పనస సంతోష్, కాలనీ అధ్యక్షుడు కిషన్ రావు, ఉపాధ్యక్షుడు రాజేష్, అనూప్ కపాడియా, దయానంద్, భజరంగ్, వేణు, పవన్, రామ్, చంద్ర, లింగంతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు దిశానిర్దేశం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**శేరిలింగంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని, దేశ ప్రయోజనాలను సర్వోన్నతంగా భావించాలని మోదీ గారు ఇచ్చిన పిలుపుకు కట్టుబడి ఉందాం...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ఆదివారం గచ్చిబౌలి డివిజన్,నలగండ్ల అపర్ణ సైబర్ కమ్యూన్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ వీక్షణా కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్ర శేఖర్ జి,రాజ్యసభ సభ్యులు రేఖా శర్మ జీ, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన్ కీ బాత్ కార్యక్రమంలో మన ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, సేవా తత్పరతను, అభివృద్ధి పట్ల బాధ్యతను మరింత బలోపేతం చేసేలా ఉందన్నారు,కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు ప్రధానమంత్రి ఘన నివాళులర్పించడం ద్వారా వారి త్యాగం చిరస్మరణీయమైందని, వారి స్ఫూర్తితో దేశ యువత ముందుకు సాగాలని,దేశ యువతలో పెరుగుతున్న ఆవిష్కరణలు,శాస్త్ర–-సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న విజయాలను మోదీ గారు ప్రత్యేకంగా అభినందించడం ద్వారా వికసిత్ భారత్–-2047 లక్ష్య సాధనలో యువతే ప్రధాన శక్తి అనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారన్నారు, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో స్వదేశీ ఉత్పత్తులు,స్వదేశీ సాంకేతికత, పరిశోధనలు, స్టార్టప్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని దీని వలన దేశ ఆర్థికాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందన్నారు,సమాజ సేవ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని ప్రధానమంత్రి స్పష్టం చేయడం అభినందనీయమన్నారు,



ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని,దేశ ప్రయోజనాలను సర్వోన్నతంగా భావించాలని మోదీ గారు ఇచ్చిన పిలుపును హృదయపూర్వకంగా స్వాగతీస్తున్నామన్నారు,మోదీ నాయకత్వంలో సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ -- సబ్ కా ప్రయత్న్ అనే స్ఫూర్తితో దేశం అన్ని రంగాల్లో వేగంగా పురోగమిస్తోందన్నారు, మోదీ గారు అందించిన సందేశాలను, తెలియజేసిన విశేషాలను ప్రతి నాయకుడు,కార్యకర్త,ప్రతి పౌరుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వసంత్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,కార్యదర్శి మాణిక్ రావు, అనిల్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయేందర్ సింగ్,డివిజన్ అధ్యక్షులు శివా సింగ్,రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ మహేష్, నాయకులు వెంకటస్వామి రెడ్డి,రాయల్,కిషన్ గౌలి, ప్రవీణ్, నాయకురాళ్ళు వరలక్ష్మీ, వినీత సింగ్, స్నిగ్ధ, మొదలగు వారు పాల్గొన్నారు.

## జలసిరి ఫార్మ్ పాండ్ అవగాహన సదస్సులు

తలకొండపల్లి ఎంపీడీవో సీతారావమ్మ

**తలకొండపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్,అదనపు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు జలసిరి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడం జరుగుతుందని తలకొండపల్లి ఎంపీడీవో సీతా రావమ్మా ఆదివారం ఒక పట్టణంలో పేర్కొన్నారు. ఈ మేరకు జూలై 27 మరియు 28 తేదీల్లో రెండు రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సదస్సులో జలసిరి ఫార్మ్ పాండ్ పనుల ప్రయోజనాలు,రైతుల గుర్తింపు,అమలు విధానం,జల సంరక్షణ మరియు లక్ష్యాల సాధనపై విస్తృతంగా చర్చించనున్నట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సంస్థల సభ్యులు,రైతులు మరియు ఉపాధి హామీ కూలీలకు ఫార్మ్ పాండ్ పనుల లక్ష్యాలు,విబి–జిఆర్ఏఎం జీ జలసిరి కార్యక్రమం అమలు విధానం,జల సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నారు. మండలంలో భూమి కలిగిన విఓ మహిళా సభ్యులను స్వచ్ఛందంగా తమ సొంత భూముల్లో ఫార్మ్ పాండ్ పనులు చేపట్టేలా ప్రోత్సహించనున్నట్లు వారు పేర్కొన్నారు. దీని ద్వారా కలిగే ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజనాలను వివరించనున్నట్లు కొనియాడారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి విఓలను గ్రూపులుగా ఏర్పాటు చేసి,ఫార్మ్ పాండ్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా గ్రామాలలోని వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ సమాఖ్య సంఘ సభ్యులు,రైతులు, ఆసక్తిగల ప్రజలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. జల సంరక్షణే భవిష్యత్తు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సీతారావమ్మ విజ్ఞప్తి చేశారు.

## సమతామూర్తిని దర్శించుకున్న త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న త్రిపుర మాజీ ముఖ్యమంత్రి దంపతులు



**రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి)** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా ఆదివారం విచ్చేసి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతామూర్తిని దర్శించుకున్నారు. భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, ఆశ్రమ ప్రతినిధులు, ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్బీఆర్ లోని ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం

-వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి):** ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్బీఆర్ లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి యలమంచి ఉదయ్ కిరణ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి నాయకుడు,కార్యకర్త, ఓటరు చురుకుగా భాగస్వాములై తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివ రావు,నడిమిటి కృష్ణ, భాస్కర్ గౌడ్, ఖాన్,రవి కుమార్ గౌడ్, రవీందర్ రెడ్డి, భరత్,నివాసితులు నగేష్ రెడ్డి,పవన్,ప్రసాద్,శరత్, మధు, వంశీ, ప్రవీణ్, నందు,అంజి, గోపీ,శశి,రత్నాచారి,నాగసాయి, కామినేని శ్రీనివాసు తదితర స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,బీఎల్ఓలు, బీఎల్ఏలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రుక్మిణి పాండురంగ కళ్యాణ పూజ

## -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి






**బషీరాబాద్, జులై 26 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తాండలోని శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో ఆదివారం రుక్మిణి--పాండురంగ కళ్యాణ పూజ తండా వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై రుక్మిణి--పాండురంగ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని, భక్తులతో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంలో మాజీ ఉపసర్పంచ్ ధన్సింగ్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అనూసు బాయ్, బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజు, భీమయ్య, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మాజీ ఉపసర్పంచ్ ధన్సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బన్సీ లాల్,పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, రవి, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, బిచ్చి రెడ్డి,సంతోష్ కుమార్, మోహన్, తండ పెద్దలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహా విద్యార్థులకు వైద్య సేవలు

**-ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో రానిస్తారు**
**-నిత్యం వ్యాయామం తప్పనిసరి చేయాలి**
**-ప్రముఖ వైద్యుడు డాక్టర్ జయప్రసాద్**
**-బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్**




**తాండూరు జులై 26 ప్రజా జ్యోతి :-** వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ వైద్యుడు డాక్టర్ జయప్రసాద్ సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాండూర్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులచే విద్యార్థులకు వైద్య సేవలు అందించడం తో పాటు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, డాక్టర్ జయప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో భాగంగానే వసతి గృహంలో ఉండే పేద విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్య ఎంత ముఖ్యమో, విద్యార్థుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన ఆహారంతో పాటు వైద్య సేవలు కూడా అంతే ముఖ్యమన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినప్పటికీ వసతి గృహంలో ఉన్న విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తోందని తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాండూర్ అధ్యక్షుడు డాక్టర్ జయప్రసాద్ తనవంతు సహాయంగా అనేక మంది పేదలకు వైద్య సేవలు అందించడం కోసం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య సమస్యలపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వైద్యులను సంప్రదించడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివమోహన్ రెడ్డి, మల్లికార్జున్,జగదీప్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు సయ్యద్ షకుర్, హాస్టల్ వార్డెన్ భాగ్యలక్ష్మి, బీసీ మహిళా సంఘం నాయకురాలు అనిత, మంజుల, విజయలక్ష్మి,లక్ష్మణ్ చారి, బసంత్ కుమార్, మీడియా ఇన్‌చార్జ్ బస్వరాజ్, బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్, పరమేష్, హరిప్రసాద్, తాండ్ర నరేష్, వినయ్, కిరణ్, బాలు,శివాజీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయి

## ఏఐటీయూసీ మహాసభల కార్మిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు




**మంచిర్యాల :** ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయని, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మంచిర్యాల జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.డి. అక్బర్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడారు. ఆగస్టు 2న మంచిర్యాలలో ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం ఐబీ సెంటర్ నుంచి భారీ కార్మిక ప్రదర్శన చేపట్టనున్నామని, జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను, మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాలతో పాటు కార్మిక హక్కులపై దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సమాన హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక ఐక్యతను బలోపేతం చేసి, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ముస్కే సమ్మయ్య, కలిందర్ అలీ ఖాన్, కె. వీరభద్రయ్య, మిట్టపల్లి పౌలు, దాగం మల్లేష్, ఎస్కే బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, కొట్టే కిషన్‌రావు, భీమనాధుని సుదర్శన్, జాడి పోషం, దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# తైక్వాండో క్రీడా పోటీలలో రజత పథకాన్ని సాధించడం అభినయం

-క్రీడాకారుడిని అభినందించిన తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య



**తాండూరు జులై 26 ప్రజా జ్యోతి :-** పూణే లో జరిగిన 5వ ఇండియా తైక్వాండో పూంసే నేషనల్ ఛాంపియన్ షిప్ 2026-2027 లో జరిగిన తైక్వాండో పోటీలలో తాండూరు ప్రాంతానికి చెందిన నర్సిములు రజత పథకం సాధించడం అభినందనీయమని తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య గుర్తు చేశారు. శనివారం రోజు తాండూర్ డిఎస్పీ ని కలిసిన నర్సింలు తైక్వాండో క్రీడకారుల పోటీలు జరిగిన విషయాన్ని ప్రస్తావించగా డి.ఎస్.పి స్పందిస్తూ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు దేహదారునికి ఎంతో తోడ్పాటున అందించే తైక్వాండో క్రీడాకారులు నేషనల్ స్థాయిలో రాణించడం సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొని రజత పథకాన్ని సాధించడం ఎంతో శ్రమించాల్సిన అవసరం అన్నారు. అలాగే ముందుకు వెళ్తు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడ మంచి పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. డిఎస్పి ని కలిసినవారిలో డి. గోపాలకృష్ణ,డి. రవి, సమక్షంలో నూతనంగా బ్లాక్ బెల్ట్ సాధించిన రేవతి కి బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందజేశారు.

# దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్సి , ఇంటర్ కు అవకాశం.

ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏం. రూప్ సింగ్.



**పరిగి/దోమ, జూలై 26 (ప్రజాజ్యోతి):**తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక దూర విద్యా విధానంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గలవారు ఈ నెల 29వ తేదీ వరకు దిర్సంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాలు పొందవచ్చునని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎం.రూప్ సింగ్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఏం డి సర్దార్ మియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపేసిన వారికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. పదవ తరగతిలో చేరేందుకు 14 సంవత్సరాల వయసు నిండిన వారై ఉండి జనన ధ్రువీకరణ పత్రము లేదా టీ సి, ద్వారా అడ్మిషన్లు పొందవచ్చునని అదేవిధంగా ఇంటర్మీడియట్లో అడ్మిషన్ పొందేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన వారితోపాటు ఇంటర్లో ఫెయిల్ అయిన వారు కూడా అర్హులని, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సెలవు రోజులలో మాత్రమే తరగతుల నిర్వహణ ఉంటుందని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్లో ఫెయిల్ అయినప్పటికీ మీరు పాసైన రెండు సబ్జెక్టులను మినహాయించి మిగిలిన మూడు సబ్జెక్టులకు పరీక్షలు రాసే అవకాశం వుందని అన్నారు. మహిళలు, వ్యాపారస్తులు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది గొప్ప అవకాశం అని, అతి తక్కువ ఫీజు ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో సీఇసీ ,హెచ్ ఇ సి గ్రూపులలో అడ్మిషన్ పొందవచ్చునని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. అడ్మిషన్లు పొందాలనుకునేవారు 8501862351, 8500554174 నంబర్లను సంప్ర దించవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రూప్ సింగ్ తెలియ జేశారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ:




**కొడంగల్ జులై 25 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మత్స్య సహకార సంఘం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. తెలుగువాడ నుండి బండల ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో పోతురాజులా విన్యాసలతో ఘనంగా బోనాల పండుగ నిర్వహించి పూజలు జరిపారు ప్రజలందరూ సుఖశాంతులతో,వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధతో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం, ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు ,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**బషీరాబాద్ జూలై 26 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ విఠల్ తెలిపారు ఉదయం మైల్వార్ వాగు నుండి మైల్వార్ గ్రామానికీ అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండ ఈసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మున్నూర్ శామప్ప తండ్రి లక్ష్మప్ప ఇంజిన్ టీఎస్34 బి0631 స్వాదినపర్చుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశామనిబషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com